వాయిస్ ఆఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

TGTEL/25/A2649

www.Voicetodaynews.com

https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

సోమవారం, నవంబరు 3, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఇది పౌరుల హక్కులపై దాడే..

### ఇది పౌరుల హక్కులపై దాడే.. 'సర్'కు వ్యతిరేకంగా స్టాలిన్ ప్రభుత్వం తీర్మానం

చెన్నై: కేంద్ర ఎన్నికల సంఘం ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) చేపట్టడం 'పౌరుల హక్కులపై దాడి' అని తమిళనాడు ప్రభుత్వం ఆరోపించింది. ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో ఆదివారం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేస్తూ 2026లో జరిగే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాతే రాష్ట్రంలో సర్‌ను చేపట్టాలని ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేసింది.



# మన అమ్మాయిలు అదుర్స్

### తొలిసారి వన్డే కప్‌ను కైవసం చేసుకున్న భారత మహిళలు





- ఫైనల్లో సఫారీ జట్టుపై 52 పరుగుల తేడాతో గెలుపు ఘంటిక
- షఫాలీ ధాటికి, దీప్తి చతురతకు ప్రత్యర్థి లొంగిపోయింది
- హర్మన్‌ప్రీత్ నేతృత్వంలో చరిత్ర సృష్టించిన నీలి బృందం
- శ్రీచరణి స్పిన్, స్మృతి దూకుడు విజయానికి బలం

భారత మహిళా క్రికెట్ చరిత్రలో ఓ అజరామర క్షణం సృష్టించారు మన సింహాల్లు. మూడో ప్రయత్నంలో ఆ స్వప్నాన్ని సాకారం చేసుకుంటూ వన్డే ప్రపంచ కప్‌ను తొలిసారిగా కైవసం చేసుకున్నారు. ముంబైలో ఆదివారం జరిగిన ఫైనల్లో దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన హర్మన్‌ప్రీత్ సేన, దేశవ్యాప్తంగా సంబర వాతావరణాన్ని నెలకొల్పింది. షఫాలీ వర్మ దూకుడు, దీప్తి శర్మ ఆల్‌రౌండ్ ప్రతిభతో భారత్ మహిళా క్రీడల కొత్త దిశను ఆవిష్కరించింది.

# దమ్ముంటే రండి, చర్చకు సిద్ధం

### ::: భూముల వివాదంపై ఎమ్మెల్యే గాంధీ సంచలన సవాల్

శేరిలింగంపల్లి: ప్రభుత్వ భూముల కబ్జాలపై హైడ్రా (HYDRA) చేపడుతున్న కూల్చివేతలను తాను స్వాగతిస్తున్నానని, అయితే ప్రైవేటు భూములపై దాడులు, రాళ్లు కొట్టడం ఎంతవరకు సమంజసమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ బీఆర్ఎస్ శాసనసభ్యులను, మాజీ స్పీకర్‌ను, మాజీ మంత్రిని నిలదీశారు. తన భూముల వ్యవహారంపై వస్తున్న ఆరోపణలకు వివరణ ఇస్తూనే, ప్రత్యర్థులపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**'11 ఎకరాలు వాస్తవం: 1991 నుంచే మా సొంతం'**

తనపై కొందరు ఎమ్మెల్యేలు చేస్తున్న ఆరోపణల్లోని ముఖ్య అంశమైన 11 ఎకరాల కొనుగోలుపై గాంధీ స్పష్టత ఇచ్చారు. "నేను రాజకీయాల్లోకి వచ్చాక ఎటువంటి భూములు కొనలేదు. ఆ 11 ఎకరాలు కొన్న మాట వాస్తవమే, కానీ అది నేను ఒక్కడినే కొన్నది కాదు. మేము తొమ్మిది మంది కుటుంబ సభ్యులు, మాజీ కార్పొరేటర్ శోభనాద్రి, నిజామాబాద్ సభ్యులు కలిసి అరకరం, అరకరం చొప్పున 1991లోనే కొనుగోలు చేశాం" అని వివరించారు.

**నిర్దిష్ట ఆధారాలు**

1991 నాటి పైసల్ పట్టీ, పహానీ, రిజిస్టర్ డాక్యుమెంట్లు, మోటివేషన్, నక్ష వంటి అన్ని లింక్ డాక్యుమెంట్లు తమ వద్ద ఉన్నాయని తెలిపారు.

**కోర్టు తీర్పు**

2008లోనే కొందరు తమ భూమి SFCదని కోర్టుకు వెళ్లగా, రెవెన్యూ అధికారులు హైకోర్టుకు తమది 'ప్రైవేటు భూమి' అని అఫిడవిట్ సమర్పించారని, 2010లో తీర్పు కూడా వచ్చిందని ఆయన వెల్లడించారు.

**అబద్ధపు ఆరోపణలు, కేటీఆర్ ప్రస్తావన**

కొంతమంది తెలిసి తెలియక కొద్దిమంది అమాయకులను తప్పుదారి పట్టించి, ఒకటికి పదిసార్లు అబద్ధాలు చెప్పడం మూలంగా దానిని నిజమని నమ్మిస్తున్నారు. 11 ఎకరాల గాంధీ అని కొందరు



శాసనసభ్యులు ఓర్వలేక కేటీఆర్‌కు చెప్పడం మూలంగా ఆయన కూడా అదే మాట్లాడడం జరిగింది. అది తప్పు" అని గాంధీ అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలోనూ, 2014, 2018, 2024 ఎన్నికల సమయంలో కూడా తాను ఈ ఆస్తుల వివరాలను ఎన్నికల అఫిడవిట్‌లో దాఖలు చేశానన్నారు. "వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే అభినందిస్తాం, స్వాగతిస్తాం" అని పేర్కొన్నారు.

**నీ సంపద ఎట్లా వచ్చింది? 1000 కోట్లకు ఎలా ఎదిగావు?'**

తనపై ఆరోపణలు చేస్తున్న ఎమ్మెల్యేను ఉద్దేశిస్తూ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. "జగద్గిరిగుట్ట నుంచి స్లిప్పర్స్ వేసుకుని మీసాల వీరప్పన్ మాదిరిగా నడిచిన నువ్వు, ఈరోజు 1000 కోట్లకు పైగా ఎలా ఎదిగావు? ఏ వ్యాపారం చేసి ఆ సంపద సంపాదించావో చెప్పాలి" అని నిలదీశారు.

భారీ ఆరోపణలు: ఐడీపీఎల్ ల్యాండ్‌ను కబ్జా చేసి సంపాదించారా? 166/6 సర్వే నెంబర్‌లో ఎకరం ఎక్కువ కలుపుకుని స్కూలు కట్టుకోవడం వాస్తవం కాదా?

పన్నుల ఎగవేత:

ప్రభుత్వం 30 లక్షల టాక్స్ విధించగా,

(మిగతా 2వ పేజీలో)



వాయిస్ టుడే

సోమవారం, నవంబరు 3, 2025

# సీఎంఎస్-03 విజయవంతం!



సూళ్లూరుపేట, నవంబర్ 3: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరోసారి తన ప్రతిభను నిరూపించింది. దేశ చరిత్రలోనే అత్యంత బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్ సీఎంఎస్-03ని ఎల్‌వీఎం3-ఎం5 రాకెట్ ద్వారా విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్‌లో రెండో లాంచ్ ప్యాడ్ నుంచి ఈ ప్రయోగం జరిగింది. శనివారం సాయంత్రం 5.26 గంటలకు ప్రారంభమైన కౌంట్‌డౌన్ 24 గంటల తర్వాత ముగియగా, ఆదివారం సరిగ్గా అదే సమయంలో బాహుబలి రాకెట్ ఆకాశంలోకి దూసుకెళ్లింది. భూమి నుండి దూరంగా 29,970 కిలోమీటర్లు, దగ్గరగా 170 కిలోమీటర్ల మధ్య ఉన్న జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లో సీఎంఎస్-03ని సురక్షితంగా ప్రవేశపెట్టారు. బెంగళూరు సమీపంలోని హసన్ నియంత్రణ కేంద్రానికి ఉపగ్రహం సంకేతాలు అందాయని, సోలార్ ప్యానెల్స్ సక్రమంగా విప్పబడ్డాయని ఇస్రో వెల్లడించింది. తదుపరి దశల్లో ఉపగ్రహాన్ని 36 వేల కిలోమీటర్ల ఎత్తులో ఉన్న భూస్థిర కక్ష్యలోకి చేర్చనున్నారు.

### ఎల్‌వీఎం3 రాకెట్ - ఇస్రోకు గర్వకారణం

"బాహుబలి"గా పేరుగాంచిన ఎల్‌వీఎం3 రాకెట్ వరుసగా ఎనిమిదోసారి విజయవంతమవడం శాస్త్రవేత్తల్లో ఆనందాన్ని రేపింది. పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన ఈ రాకెట్ మూడు దశలతో నిర్మితమైంది - రెండు ఘన ఇంధన స్ట్రాపాన్లు (ఎస్200), లిక్విడ్ కోర్ స్టేజ్ (ఎల్110), క్రయోజెనిక్ స్టేజ్ (సీ25).

### బహుళ బ్యాండ్ శాటిలైట్ - సముద్రానికీ కనెక్టివిటీ

జీశాట్ సిరీస్‌లో భాగమైన సీఎంఎస్-03, ఇంతవరకు ప్రయోగించిన కమ్యూనికేషన్ శాటిలైట్‌లలో అత్యంత బరువైనది. ఇది జీశాట్-7 స్థానాన్ని భర్తీ చేస్తుంది. బహుళ బ్యాండ్ ట్రాన్స్‌ఫాండర్లతో అమర్చిన ఈ ఉపగ్రహం భారత ఉపఖండం మరియు పరిసర సముద్ర ప్రాంతాల్లో నిరంతర సేవలు అందిస్తుంది. ఇంటర్నెట్ కనెక్టివిటీ, డీటీహెచ్ ప్రసారాల నాణ్యత గణనీయంగా మెరుగుపడనుంది. శాస్త్రవేత్తల ప్రకారం, ఈ ఉపగ్రహం కనీసం 15 ఏళ్లపాటు సేవలందించగలదు. సముద్ర వాతావరణం, నౌకాదళ అవసరాలు, వ్యూహాత్మక కమ్యూనికేషన్ అవసరాలకు ఇది కీలకమవుతుంది.

# మణుగూరులో బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ దాడి

**బీఆర్ఎస్ ఆఫీస్‌లో ఫర్నీచర్ దహనం, ఫ్లెక్సీల చింపివేత**

**ఇరు పార్టీల కార్యకర్తల ఘర్షణతో పలువురికి గాయాలు**

**పట్టణంలో ఆందోళనకర పరిస్థితులు, 144 సెక్షన్ అమలు**

**"ఇది సిగ్గుమాలిన చర్య : మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**మా ఆస్తి తిరిగి దక్కించుకున్నాం :ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



మణుగూర్: మణుగూర్‌లో రాజకీయ ఉద్రిక్తతలు మళ్లీ చెలరేగాయి. ఒకప్పటి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా ఉన్న భవనాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి కాంగ్రెస్ కార్యకర్తలు ఆదివారం దాడి చేశారు. ఈ ఘటనలో పట్టణ వాతావరణం ఉద్రిక్తంగా మారి, పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు. పురాతనంగా "ఇందిరమ్మ భవన్"గా పేరుగాంచిన ఈ భవనం, రేగా కాంతారావు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత "తెలంగాణ భవన్"గా మార్చబడి, గులాబీ రంగులో రంగరించబడింది. కాంగ్రెస్ కార్యకర్తలు ఈ నిర్ణయాన్ని అప్పటి నుంచి తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ఆ స్థలాన్ని తిరిగి తీసుకోవాలని ప్రయత్నాలు కొనసాగించారు. ఆదివారం వందలాది మంది పార్టీ అనుచరులు ర్యాలీగా బయలుదేరి భవనం వద్దకు చేరుకున్నారు. ఫ్లెక్సీలను చింపివేసి, లోపలున్న కుర్చీలు, ఫర్నీచర్‌ను బయటకు తీసి తగులబెట్టారు. "ఇందిరమ్మ భవన్" బోర్డును తిరిగి ఏర్పాటు చేశారు. ఈ సమయంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగి, కొందరు గాయపడ్డారు. మంటలు వ్యాపించడంతో ప్రాంత ప్రజల్లో భయాందోళన నెలకొంది. అగ్నిమాపక సిబ్బంది సమయానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. డీఎస్పీ వంగార వీరేందర్‌రెడ్డి నేతృత్వంలో పోలీసులు పరిస్థితిని నియంత్రించారు.

### రాజకీయ ప్రతిస్పందనలు

మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఈ దాడిని "సిగ్గుచేటైన చర్య"గా పేర్కొన్నారు. శాంతి భద్రతలు దెబ్బతీసే ప్రయత్నంగా దీన్ని అభివర్ణించారు. ప్రస్తుత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాత్రం "మేము కాంగ్రెస్ ఆస్తిని తిరిగి సాధించుకున్నాం" అని ప్రకటించారు. 2019లో కాంగ్రెస్ తరఫున గెలిచిన రేగా కాంతారావు తర్వాత బీఆర్ఎస్‌లో చేరారు. అదే స్థావరాన్ని పార్టీ కార్యాలయంగా ఉపయోగించుకోవడంతో వివాదం ముదిరింది. 2023 ఎన్నికల్లో ఆయన ఓటమి పాలవ్వగా, కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు విజయం సాధించారు. అప్పటి నుంచే భవనం యాజమాన్యం పై చిచ్చు చెలరేగింది.

# బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ తప్పనిసరి

**పార్లమెంట్ సమావేశాల లోపే నిర్ణయం తీసుకోవాలంటూ అఖిలపక్ష డిమాండ్**

**బీసీల హక్కుల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటానికి పిలుపు**

**రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత విస్తరించే బీసీ జేఏసీ నిర్ణయం**

**జనవరి నాలుగో వారంలో హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ**



హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఈ నెల 20వ తేదీ నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లోనే రాజ్యాంగ సవరణ చేయాలని అఖిలపక్ష నాయకులు, కుల సంఘ ప్రతినిధులు డిమాండ్ చేశారు. అలా జరగకపోతే గల్లీ నుంచి ఢిల్లీ వరకు తీవ్ర ఉద్యమం ప్రారంభించనున్నామని హెచ్చరించారు. బంజారాహిల్స్‌లోని కళింగ కల్చరల్ సెంటర్‌లో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి బీసీ జేఏసీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. 'బీసీ రిజర్వేషన్ల పెంపు - భవిష్యత్ కార్యాచరణ' అనే అంశంపై జరిగిన ఈ సమావేశానికి జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్, కో చైర్మన్ దాసు సురేష్, కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణ సమన్వయం వహించారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, "ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమల్లోకి వచ్చిన తర్వాత దేశంలో రిజర్వేషన్ లేని వర్గం అంటూ ఏదీ లేదు. కానీ రిజర్వేషన్లు ఉన్న వర్గాల మధ్యనే బీసీలకు అన్యాయం జరుగుతోంది. ఇక మోసపోయిన బీసీలు ఐక్యంగా నిలబడి తగిన సమాధానం చెప్పే సమయం వచ్చింది," అని అన్నారు.

"గత నెల 18న జరిగిన రాష్ట్ర బంద్ బీసీల ఐక్యతకు నిదర్శనం. ఇప్పుడు తెలంగాణ ఉద్యమం తరహాలోనే రిజర్వేషన్ల సాధన కోసం సామాజిక శక్తులను ఏకం చేస్తాం," అని జాజుల శ్రీనివాస్‌గౌడ్ వెల్లడించారు. ఈ నెల 6 నుంచి వరుస పోరాటాలతో కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యమని చెప్పారు.

బీసీ రిజర్వేషన్ల అంశంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరావత్ అనిల్ స్పష్టం చేశారు. అసెంబ్లీలో ఆమోదించిన బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందేలా ఇండియా కూటమి తరఫున ప్రయత్నిస్తామని తెలిపారు. మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ, "బీసీలకు దశాబ్దాలుగా రాజకీయ అన్యాయం జరుగుతోంది. పార్టీ భేదాలు పక్కనపెట్టి పోరాటం కొనసాగిద్దాం," అని పిలుపునిచ్చారు.

ఎమ్మార్పీఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ, "బీసీ ఉద్యమానికి మా సంపూర్ణ మద్దతు ఉంటుంది. బయట నుంచే కాకుండా ప్రత్యక్షంగా పాల్గొంటాం," అని ప్రకటించారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, "బీసీలు తెలంగాణలో ఒంటరిగా లేరు. ప్రజలందరూ వారితోనే ఉన్నారని ఇటీవలి బంద్ చాటింది," అన్నారు. సినీ నటుడు ఆర్. నారాయణమూర్తి మాట్లాడుతూ, "తరతరాలుగా కొనసాగుతున్న బీసీల అన్యాయాన్ని అంబేద్కర్, ఫూలే చూపిన మార్గంలో దండుకట్టి ఎదుర్కోవాలి," అని పిలుపునిచ్చారు. సమావేశంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కొల్లేటి ప్రభాకర్ సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ కాలేజీల బంద్

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదలలో ప్రభుత్వం చూపుతున్న ఆలస్యంపై నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ విద్యాసంస్థలు ఈరోజు నుంచే తాళాలు వేసేశాయి. ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఫతి) ఆధ్వర్యంలో ఈ బంద్ ప్రారంభమైంది. ప్రభుత్వం బకాయిలను పూర్తిగా చెల్లించే వరకు ఉద్యమం కొనసాగుతుందని యాజమాన్యాలు ప్రకటించాయి. గడువు ముగిసినా నిధులు విడుదల కాకపోవడంతో, నవంబర్ 3 (సోమవారం) నుంచి నిరవధిక బంద్ పాటించనున్నట్లు ఫతి ప్రకటించింది. రాష్ట్రంలోని ఇంజనీరింగ్, ఫార్మసీ, బీఈడ్, ఎంబీఏ, నర్సింగ్, లా, ఎంసీఏ తదితర విభాగాలకు చెందిన అన్ని ప్రైవేట్ కళాశాలలు ఈ నిరసనలో పాల్గొంటున్నాయి. యూనివర్సిటీ పరిధిలో ఉన్న పలు కళాశాలల్లో పరీక్షలు వాయిదా పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2,500 ప్రైవేట్ విద్యాసంస్థలు బంద్‌లో ఉన్నాయని ఫతి నాయకులు తెలిపారు. ఈ నెల 6న దాదాపు లక్షన్నర మంది అధ్యాపకులు, సిబ్బంది హాజరయ్యే మహాసభను నిర్వహించనున్నారు. నవంబర్ 10 లేదా 11న 10 లక్షల మంది విద్యార్థులతో హైదరాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధమవుతోంది. మంత్రులు, ఎమ్మెల్యేల నివాసాల ముట్టడి, జిల్లాల కలెక్టరేట్‌ల ఎదుట ఆందోళనలు కూడా చేపట్టనున్నట్లు నాయకులు ప్రకటించారు. ఇక మరోవైపు, ప్రభుత్వం ప్రైవేట్ కాలేజీల బోధన ఫీజుల వినియోగంపై విజిలెన్స్ దర్యాప్తు ఆదేశించింది. కొన్ని సంస్థలు విడుదల చేసిన నిధులను తప్పుగా వినియోగిస్తున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో ముఖ్య కార్యదర్శి కె. రామకృష్ణారావు అన్ని విద్యాసంస్థలపై సమగ్ర తనిఖీలు చేపట్టాలని సూచించారు. ఈ చర్యల్లో పోలీసు, సీఐడీ, ఏసీబీ, ఇంటెలిజెన్స్ విభాగాల సహకారం తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

### యాజమాన్యాల ఆగ్రహం

"మాకు రావాల్సిన బకాయిలు అడిగితే విచారణలతో భయపెడతారా?" అని ప్రైవేట్ కళాశాలల ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బకాయిలు అడిగినందుకు విజిలెన్స్ విచారణలు పెట్టడం బ్లాక్‌మెయిల్ ప్రయత్నమని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు తప్పుడు లబ్ధిదారులకు మళ్లించిన అధికారులు ఉన్నా, వారిపై మాత్రం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

# దమ్ముంటే రండి, చర్చకు సిద్ధం

కేవలం 7 లక్షలు మాత్రమే కడుతూ ప్రభుత్వానికి రావాల్సిన టాక్స్‌ను ఎగ్గొట్టలేదా? అని ప్రశ్నించారు.

### రాజకీయ సవాల్: 'సీబీఐ విచారణకు రెడీ, నీకు దమ్ముందా?'

"నా విషయంలో ఇంత క్లారిటీగా ఉన్నప్పుడు నా మీద బురద జల్లడం సమంజసమా?" అని ప్రశ్నించిన గాంధీ, బహిరంగ చర్చకు సవాల్ విసిరారు.

"మీకు దమ్ము ధైర్యం ఉంటే రండి. మీడియా సమక్షంలో బహిరంగంగా మీకు తెలిసిన వారిని తీసుకొని రండి. చర్చకు పెడదాం." అన్ని డాక్యుమెంట్లతో తాను ఎక్కడికి రమ్మన్నా వచ్చి ప్రదర్శనకు పెడతానని ఛాలెంజ్ చేశారు. నిఘా సంస్థల విచారణకు డిమాండ్: "2014 నుండి 2024 దాకా ఏ శాసనసభ్యుడు ఎంత అక్రమాస్తులు సంపాదించాడో సీబీఐ, ఈడీ, హెూంమినిస్టర్‌కు, మోదీకి దర్యాప్తు సంస్థలకు అప్పజెప్పడానికి నేను రెడీగా ఉన్నాను. నువ్వు రెడీగా ఉన్నావా? నీకు దమ్ముందా?" అని పక్క నియోజకవర్గ ఎమ్మెల్యేకు ఆగ్రహంగా ఛాలెంజ్ విసిరారు.

### పేదల పొట్ట కొట్టడానికి కారకులు ఎవరు?

హైడ్రా చర్యలు బాగున్నా, పేద ప్రజల పొట్ట కొట్టడాన్ని తాను ఖండిస్తున్నానన్న గాంధీ, దీనికి కారకులు ఎవరు అని ప్రశ్నించారు. "ఆ పేద ప్రజలకు భూములు ఎవరమ్మారు? ఆ పేద ప్రజలను మోసం చేసింది ఎవరు? పెద్దాయన (మాజీ స్పీకర్), మంత్రిగా పనిచేసిన వారు నిజాయితీగా ఆలోచించి మోసం చేసిన వారిని వదిలిపెట్టి, ఇటువంటి కార్యక్రమాలు చేయడం మంచిది కాదు" అని హితవు పలికారు.

**త్వరలో సంచలనం:** కూకట్‌పల్లి సర్వే నెంబర్ 90, ఐడీపీఎల్ భూములు, బోరంపేట, బాచుపల్లి ప్రాంతాలలో జరిగిన కబ్జాల బాగోతాన్ని అన్ని ఆధారాలతో త్వరలో ప్రెస్ క్లబ్‌లో బట్టబయలు చేస్తానని గాంధీ హెచ్చరించారు.



# 'ఆపరేషన్ సిందూర్‌తో కాంగ్రెస్ రాయల్ ఫ్యామిలీకి నిద్ర కరువైంది'

పాట్నా: పహల్గాంకు ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టింది. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని ప్రస్తావిస్తూ ప్రధాని మోదీ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైనిక దళాలు పీవోకే,పాకిస్తాన్‌లో ఉగ్రశిబిరాల్ని కూల్చేస్తుంటే కాంగ్రెస్ రాయల్ ఫ్యామిలీకి నిద్ర కరువైందని ఆరోపించారు. ఆదివారం బిహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. మరో నాలుగు రోజుల్లో జరగనున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అరాలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో మోదీ కాంగ్రెస్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు. సభలో మోదీ మాట్లాడుతూ.. 'ఇటీవలే మనం 'ఆపరేషన్ సిందూర్' నిర్వహించాం. మనం హామీ ఇచ్చాం. ఇచ్చిన హామీని నెరవేర్చాం. ఆపరేషన్ సిందూర్‌లో ధైర్యసాహసాల్ని ప్రదర్శించిన సైనికుల్ని ప్రతి భారతీయుడు గర్వించాలి. కానీ సైన్యం విజయం సాధించినా, కాంగ్రెస్, ఆర్జేడీ మాత్రం అసంతృప్తిగా ఉన్నాయి'అని ఎద్దేవా చేశారు. పాకిస్తాన్‌లో ఆపరేషన్ సిందూర్ సమయంలో కాంగ్రెస్ రాయల్ ఫ్యామిలీ నిద్రపోలేకపోయింది. ఇప్పటికీ పాకిస్తాన్, కాంగ్రెస్ నామ్దార్లు 'ఆపరేషన్ సిందూర్' నుంచి కోలుకోలేకపోతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఎన్‌డీఏ మేనిఫెస్టోను 'బిహార్ సమగ్ర అభివృద్ధికి హామీ'గా అభివర్ణించారు. మీ ఉత్సాహాన్ని చూస్తే 'వికసిత బిహార్' లక్ష్యం పట్ల నా సంకల్పం మరింత బలపడుతోందని వ్యాఖ్యానించారు.

### భారత్ ఉగ్రవాదాన్ని సహించదు

పాక్ ఉగ్రవాదులు పహల్గామ్ టూరిస్టులపై దాడికి తెగబడ్డారు. ఈ ఉగ్రదాడిలో 26మంది ప్రాణాలు కోల్పోయారు. అందుకు ప్రతీకారంతో భారత్ ఆపరేషన్ సిందూర్ పాక్,పీవోకేలో ఉగ్రశిబిరాల్ని నేలమట్టం చేసింది. వందల్లో ఉగ్రవాదుల్ని ముట్టుబెట్టింది. ప్రధాని మోదీ పలహల్గాం ఉగ్రదాడి 'ఉగ్రవాదంలో అత్యంత క్రూరమైన రూపం'గా అభివర్ణించారు. ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాదంపై భారత పోరాటంలో కొత్త అధ్యాయం. ఇకపై భారత్ ఉగ్రవాదాన్ని సహించదు'అని స్పష్టం చేశారు.



# మజ్లిస్‌కు తవంచిన సీఎం రేవంత్

గోల్కొండ: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా షేక్‌పేటలో మాట్లాడుతూ, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డి మజ్లిస్ పార్టీ ఆదేశాల ప్రకారం వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. "ప్రధానమంత్రి పదవి కాదు, ఓట్ల కోసం మజ్లిస్ మాటకే సీఎం తలవంచుతున్నారు. ఇంతటి దాస్య ధోరణి తెలంగాణ చరిత్రలో చూడలేదు," అని ఆయన వ్యాఖ్యానించారు. తాజా ఎన్నికల్లో మజ్లిస్ అనుకూలత కోసం కాంగ్రెస్ పార్టీ తన ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టిందని ఆయన విమర్శించారు. "మజ్లిస్ పాత అభ్యర్థినే ఇప్పుడు కాంగ్రెస్ ప్రతినిధిగా నిలబెట్టడం, అజహరుద్దీన్‌కు పదవి ఇవ్వడం ఇవన్నీ రాజకీయ లాభాల కోసం తీసుకున్న నిర్ణయాలు," అని ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ, "మజ్లిస్ ఒత్తిడికి లోనై విలువైన ఆర్మీ భూములను ముస్లిం సమాధుల కోసం కేటాయించడం నేరమే. ప్రభుత్వానికి అందరికీ సమాన న్యాయం చేయడం ప్రధాన బాధ్యత," అన్నారు.

### "రాష్ట్ర పథకాల వెనుక కేంద్ర నిధులే"

రాష్ట్రంలో అమలవుతున్న ప్రతి సంక్షేమ యోజనకు కేంద్ర ప్రభుత్వమే వెన్నెముక అని కిషన్‌రెడ్డి తెలిపారు. "రేషన్ సరఫరా, రైతు సాయం, పేదలకు ఆర్థిక భరోసా ఇవన్నీ దిల్లీ నుంచి వస్తున్న నిధులతోనే సాధ్యమవుతున్నాయి. రాష్ట్రం క్రెడిట్ తీసుకుంటోంది కానీ శ్రమ మాత్రం మోదీ ప్రభుత్వానిదే," అన్నారు.

# తెలంగాణ జాగృతి లో కేవైసీస్ రాష్ట్ర అధ్యక్షుడు గొరిగే నరసింహ కురుమ చేరిక

## కండువా కప్పి ఆహ్వానించిన కల్వకుంట్ల కవిత...

సికింద్రాబాద్/బోడుప్పల్, నవంబర్ 02 (వాయిస్ టుడే ప్రతినిధి): హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో మంచినీటి కొరత ఉంది మంచినీటి సమస్య పైన జాగృతి పోరాటం చేస్తుందని కల్వకుంట్ల కవిత అన్నారు. మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచర్ల లో కేవైసీస్ రాష్ట్ర అధ్యక్షుడు, పూలే ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ గొరిగి రాధిక నరసింహ కురుమ,వారి బృందం 200 మందితో తెలంగాణ జాగృతి లో కల్వకుంట్ల కవిత సమక్షంలో ఆదివారం జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.... కురుమ సంఘం అధ్యక్షుడు నరసింహ జాగృతిలో చేరడం చాలా ఆనందంగా ఉందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ లో మంచినీటి సమస్య కొన్ని సంవత్సరాలుగా ఉందనీ, ఆ సమస్య కోసం జాగృతి పోరాటం చేసి వారికి మంచి నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గొరిగే నరసింహ కురుమ మాట్లాడుతూ... కల్వకుంట్ల కవిత బిసి పట్ల చేస్తున్న



పోరాటాలు చూసి జాగృతి లో మా మిత్ర బృందంతో జాయిన్ అయ్యామన్నారు. మా మిత్రుల లైన ఇద్దరిలో ఒకరికి ఉప్పల్ ఇంచార్జ్,షాద్నగర్ ఇన్చార్జి నియమించడం జరిగిందనీ, కురుమల పట్ల ఉన్న సఖ్యతతోనే మాకు ఇన్చార్జిలు ఇవ్వడం ఆనందంగా ఉందని కల్వకుంట్ల కవితకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గోరిగే నరసింహ కురుమ తో పాటు బాపూరాజు,శివ కుమార్, తిరుపతి రాజు,రాజు,వెంకటేష్,సతీష్, సత్యనారాయణ, యాకూబ్ పాషా, దేవేందర్ రెడ్డి,జంగిలి శ్రీనివాస్, కమలాకర్, జల్లి సిద్ధులు, గుంటి శ్రీను, గుజ్జ భాస్కర్, మౌనిక, వరలక్ష్మి, మాధవి, శారద తదితరులు తెలంగాణ జాగృతి లో కండువా కప్పుకొని జాయిన్ అయ్యారు.



## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 417 జయంతి ఉత్సవాలు

### హాజరైన బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి

### జయంతి వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలి

హైద్రాబాద్ (వాయిస్ టుడే): భూత భవిష్యత్తు వర్తమానం గురించి ముందే వివరించిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 417 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆదివారం ట్యాంక్ బండ్ పై పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహానికి ప్రత్యేక పూల అలంకరణ చేసి జయంతి ఉత్సవాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి హాజరై దీపాలంకరణ చేసి మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో పోతులూరి వీర బ్రహ్మంగారి జయంతి వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలానే రెండు రాష్ట్రాల్లో ఉన్న విశ్వబ్రాహ్మణు లను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జాతిలో విశ్వకర్మలు పుట్టడం జాతికే గర్వకారణమన్నారు. విశ్వకర్మలు వారి వారి నైపుణ్యంతో ప్రజలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఇటీవల తుఫాను కారణంగా కడపలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఇల్లు కూలిపోయిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్పందించి వెంటనే నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాటికొండ శ్రీనివాస్ చారి, నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.




## నాచారంలో ట్రస్ట్ కార్స్ మేళా"కు అనూహ్య స్పందన

నాచారం (వాయిస్ టుడే):నాచారం లో కారు మేళా"కు అనూహ్య స్పందన లభిస్తుంది. కార్ల ప్రదర్శన మేళాకు ఊహించిన దానికంటే ఎక్కువ మంది కస్టమర్లు హాజరయ్యారని ట్రస్ట్ కార్స్ నిర్వాహకులు రోషన్ తెలిపారు. ప్రతి ఆదివారం, గురువారం కార్ మేళా నిర్వహిస్తున్నారు. చిన్న స్థాయి నుండి పెద్ద స్థాయి వరకు తమ వద్ద సెకండ్ హ్యాండ్ కార్లు అందుబాటు లో ఉన్నాయన్నారు. అతి తక్కువలో 50వేలకు కారు అందిస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి ఒక కారు అనే నినాదం తమ ఉద్దేశం అన్నారు. ప్రతి ఆదివారం, గురువారం నిర్వహించే కారు మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమను సంప్రదించాలనుకునే వారు 9666127703 నెంబర్ కు కాల్ చేయాలని ట్రస్ట్ కార్స్ నిర్వాహకులు రోషన్ తెలిపారు.

## భారత్ మహిళా క్రికెట్ జట్టు వరల్డ్ కప్పు గెలుస్తుంది: జీ ఆర్ కిరణ్



నాచారం (వాయిస్ టుడే): ముంబయి వేధికగా జరుగుతున్న ఇండియా-సౌత్ ఆఫ్రిక మహిళల వండే ప్రపంచ కప్ క్రికెట్ పోటీలో భారత్ మహిళా జట్టు విజయం సాధిస్తుందనీ సరోజినీ క్రికెట్ అకాడమీ విద్యార్థులు ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు జరిగిన అన్ని మ్యాచ్లలో భారత్ జట్టు విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇదే విజయపరంపర కొనసాగుతుందన్నారు. భారత్ మహిళా క్రికెట్ జట్టుకు అభినందనలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మహిళ క్రికెట్కు చాలా క్రేజి పెరుగుతుందన్నారు. భారత మహిళా జట్టు విజయం సాధించాలనీ ప్రజలందరూ కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సరోజినీ క్రికెట్ అకాడమీ కోచ్, విశ్లేషకులు జి ఆర్. కిరణ్ , సరోజనీ క్రికెట్ అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారు.



## కార్తీక మాసం ద్వాదశి సందర్భంగా రుద్రాభిషేకం హెూమాలు యజ్ఞాలు

కూకట్ పల్లి, నవంబర్, 2(వాయిస్ టుడే) : సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని న్యూ బోయినపల్లి ఓల్డ్ ఎయిర్పోర్ట్ రోడ్డులో గల శ్రీ వెంకటేశ్వర వేదాంతవర్ధిని సంస్కృత కళాశాల పాఠశాల కార్తీకమాసం చిలుకూరు ద్వాదశి సందర్భంగా దశాబ్దాలుగా చేయు రుద్రాభిషేకం సుదర్శన హెూమము తులసీ దామోదర కళ్యాణము సత్యనారాయణ వ్రతం సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి సురేంద్ర, జంపన ప్రతాప్, విద్యార్థులు, అధ్యాపకులు మరియు పూర్వ విద్యార్థులు కళాశాల శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# ఘనంగా డి.వై.ఎఫ్.ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, నవంబర్ 02 (వాయిస్ టుడే ప్రతినిధి): భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం డి వై ఎఫ్ ఐ హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య పార్క్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ నాయకులు సైదులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో యువత ఎదుర్కొంటున్న సమస్య ల పై డి వై ఎఫ్ ఐ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. విద్యా, ఉపాధి కోసం పోరాడే ఏకైక సంఘం డి వై ఎఫ్ ఐ అని అన్నారు.యువతీ, యువకులు డి.వై.ఎఫ్.ఐ లో చేరాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ ఆశయాలతో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డి.వై.ఎఫ్.ఐ) ఏర్పడి నేటికి 46 సంవత్సరాలు గడుస్తున్నదని, ఎందరో అమరుల త్యాగమే భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య పతాకమే నిలువెత్తు గర్వంగా ఎగురుతున్నదని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య అని రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్ ఎల్ మూర్తి, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతను కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తున్నాయి తప్ప ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలం అయ్యాయని దుయ్యబట్టారు. బీజేపీ



ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఆ విషయమే మర్చిపోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేస్తానని చెయ్యడం లేదన్నారు. ప్రజలను మోసం చేసి, అభివృద్ధి లేని చోట మసిపూసి మారేడుకాయ లాగ అభివృద్ధిని చూపించే ప్రయత్నాన్ని ప్రజలు నిశ్శబ్దంగా గమనిస్తున్నారని, ఈ బూర్జువా రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో తప్ప మరో సందర్భంలో ప్రజలను గుర్తించరని, ఇలాంటి వాళ్ళకి ఎన్నికల సమయంలో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జావీద్,ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అశోక్ రెడ్డి, లెనిన్, జిల్లా నాయకులు రాజయ్య, దేవేందర్,బాను కిరణ్, అర్జున్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఆచార్యుడు- అవిశ్రాంత పరిశోధకుడు



సికింద్రాబాద్ (వాయిస్ టుడే):శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ కి చెందిన విశ్రాంత ఆచార్యుడు అనుమకొండ వరద రాజులు అవిశ్రాంత పరిశోధకుడిగా ప్రసిద్ధి చెందాడు. గత 33 సంవత్సరములు బోధన, పరిశోధనలు గావించి, 2010 లో పదవి విరమణ చేశారు. కానీ పరిశోధనపై ఉన్న అభిరుచి మేరకు పదవి విరమణ తరువాత 75 ఏళ్ల వయస్సులో సైతం విద్యారంగంలో పరిశోధనలు కొనసాగిస్తున్నారు. ఈయన చేసిన పరిశోధనాల ఫలితాల ఆధారంగా పదవి అనంతరం వరదరాజులకు యూజీసీ ఎమిరేట్ ఫెలోగా ఎంపిక చేసింది. అప్పటినుంచి ఆయన ఎన్విరాన్మెంటల్ ఫ్రెండ్లీ ప్లాస్టిక్స్ మీద పరిశోధనలు చేస్తున్నారు. దీంతో పాటుగా సి ఎస్ ఐ ఆర్ ఎమిరేట్స్ సైంటిస్ట్ గా ఎంపికయ్యారు. ఉస్మానియా యూనివర్సిటీ ఫిజిక్స్ డిపార్ట్మెంట్లో నానో కాంపోజిట్ ల మీద పరిశోధనలు చేశారు ఈయన చేసిన పరిశోధనలు 20053 ప్రముఖ ఇంటర్నేషనల్ జర్నల్స్ లో ప్రచురింపబడ్డాయి 4 పేజన్స్ సైతం పొందారు స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీ ప్రచురించిన టాప్ సైంటిస్టులలో ఈయన పేరు చేర్చబడింది.




## యువకుడిని కాపాడిన దోమలగూడ సిఐ

### సిఐ పట్ల హర్షం వ్యక్తం చేసిన స్థానికులు...

### నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ పై నుంచి రైలింగ్ పై పడి (ఇనుప చువ్వలు గుచ్చుకొని) ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న యువకుడు....

సికింద్రాబాద్, నవంబర్ 02 (వాయిస్ టుడే ప్రతినిధి): హైదరాబాద్, అశోక్ నగర్ షిరిడి సాయి మందిరం శివ టవర్స్ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న బిల్డింగ్ రెండవ అంతస్తు పై నుండి ఆకస్మికంగా జరిగిన సంఘటనకు తక్షణమే స్థానికులు అందించిన సమాచారంతో వెంటనే దోమలగూడ ఎస్ హెచ్ ఓ మహమ్మద్ అంజత్ అలీ వ అక్కడికి చేరుకొని ఎంతో చాకచక్యంగా ఆపద్బాంధవుడులా యువకుడిని కాపాడిన సంఘటన దోమలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది.ఈ సంఘటన సంబంధించి అశోక్ నగర్లోని శివ టవర్స్ షిరిడిసాయి మందిరం పక్కల నూతనంగా నిర్మిస్తున్న బిల్డింగ్ నిర్మాణం రెండవ అంతస్తు నుండి రాజస్థాన్ కు చెందిన సాగాన్ (25) ప్లాస్టర్ పని చేయడానికి వచ్చిన యువకుడు ప్రమాదవశాత్తు కాలుజారి బిల్డింగ్ కింద ఉన్న రేయిలింగ్ ఇనుప చువ్వల్లో లో చిక్కుకొని తీవ్రగాయాలతోకొట్టుమిట్టాడుతున్న ఆ.యువకుడిని దోమలగూడ సిఐ, తక్షణమే సంఘటన స్థలానికి చేసుకొని ఎంతో చాకచక్యంతో వెల్డర్ ను పిలిపించి రైలింగ్ (ఇనుప చువ్వలు)కట్ చేయించి ఆపద్బాంధవుడిలాయువకుడ్ని కాపాడి తనకబంద హస్తాలతో తీసుకొని అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.ఇట్టి సంఘటన పట్ల స్థానికులు సిఐ స్పందన పట్ల హర్షం వ్యక్తం చేశారు. మరోపక్క ఈ సంఘటనకు సంబంధించి దోమలగూడ పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



## కార్పొరేటర్ను కలిసిన బిల్డర్ అసోసియేషన్ సభ్యులు

సికింద్రాబాద్, నవంబర్ 02 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సికింద్రాబాద్ బిల్డర్ అసోసియేషన్ సభ్యులను కార్పొరేటర్ సామల హేమ అభినందించి వారికి సంబంధించిన సమస్యలను హేమ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారం అయ్యే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ,నాయకులు కరాటే రాజు, సికింద్రాబాద్ బిల్డర్ అసోసియేషన్ సభ్యులు నోముల ప్రకాశ్, శ్యామ్, రాజేష్,యాదగిరి,బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



## బోరబండ డివిజన్ పరిధిలో బీజేపీ పార్టీ గడప గడపకు ప్రచారం: పైడి రాకేష్ రెడ్డి

నాచారం (వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో బోరబండ డివిజన్ పరిధిలో గడప గడపకు ప్రచార కార్యక్రమంలో భాగంగా బూత్ నంబర్ 314 లో జరిగిన పాద యాత్రలో ముఖ్య అతిథిగా ఆర్మూర్ శాసన సభ్యులు శ్రీ పైడి రాకేష్ రెడ్డి, కాంతారావు, కేతినేని సరళ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న శక్తి కేంద్ర ఇంచార్జ్ మర్రి మోహన్ రెడ్డి,బూత్ ఇంచార్జ్ కో ఆర్డినేటర్ ,మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,గంధమల్ల గోపి,క్రాంతి కుమార్,మంజుల వాణి,బూత్ అధ్యక్షులు అభిషేక్ నాయక్ %ం%. కృష్ణ, సురేష్ నాయక్ మరియు డివిజన్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మున్నూరు కాపులు ఆర్థికంగా రాజకీయంగా, సామాజికంగా ఎదగడానికి కార్యక్రమాలు నిర్వహించాలి

### మహాసభ అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్ రావు

హైదరాబాద్, నవంబర్ 2(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ కాచిగూడ కార్యాలయంలో మహాసభ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ మేరకు వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మహాసభ అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ 90 సంవత్సరాల నుండి నియమావళి ప్రకారం పార్టీ లకు అతీతంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపులు ఎదగడానికి అనేక కారిక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిల్మిలి మహేష్ ను మహాసభ కార్యదర్శిగా, ఉప్పరి రమేష్ని మహాసభ కార్యదర్శి గా దువ్వ చంద్రకాంత్ ఉపాధ్యక్షులుగా, చేపూరి వెంకటేశ్వర రావుని ఉపాధ్యక్షులు గా మరియు హైదరాబాద్ జిల్లా కన్వీనర్గా,గండు సతీష్ ను ప్రధానకార్యదర్శులుగా,మామిడి రమేష్ ని కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా దమ్మయ్యగారి శ్రీకాంత్ గారిని కరీంనగర్ జాయింట్ కన్వీనర్ గా,జగడం రచన గారిని జగిత్యాల జిల్లా జాయింట్ కన్వీనర్ గా అత్తినేని శ్రీనివాస్ ని కన్వీనర్ గా బండి వరుణ్ ను మహాసభ ఈ సీ మెంబర్ గా సప్పిడి భాస్కర్ ను ఈ సీ మెంబర్ గా నియమించారు. ఈ కారిక్రమంలో సీనియర్ కాంగ్రెస్ లీడర్ లేట్ డి.శ్రీనివాస్ సోదరి గిర్మాజి గంగాధర్ భాగ్యవతి మహాసభ అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్ రావును సన్మానించారు. త్వరలో మహాసభ కు మరి కొందరిని పదధికారులని నియమించ నున్నట్టు తెలిపారు.



## శ్రీ గణేష్ గడ్డ దేవస్థానంలో త్రాగునీటి ఆరో ప్లాంట్‌ను ప్రారంభించిన ఆలయ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం: ఇస్నాపూర్ మున్సిపాలిటీ రుద్రారం శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో నిత్య అన్నదానం సందర్భంగా భక్తులకు త్రాగునీరు ఇబ్బంది లేకుండా రెండవ త్రాగునీటి ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసిన ధాతలు రుద్రవరం గ్రామ సిద్ధంశెట్టి నవీన్,రజినీకాంత్ దంపతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చేర్మెన్ హరిప్రసాద్ రెడ్డి,సభ్యులు రుక్మారెడ్డి,నర్సింహాగౌడ్, లచ్చిరెడ్డి, ముకుందరెడ్డి, నాగరాజు గౌడ్, జ్ఞానేశ్వర్, మధుసూదనరెడ్డి, నర్సింహారెడ్డి, మంజుల, కృష్ణవేణి గౌడ్, సంతోష్ పంతులు, అయ్యప్ప పంతులు, మధు పంతులు,ఈశ్వర్, సుధాకర్, నందిశ్వర్, ప్రభు నాయకులు పాల్గొన్నారు.



## హనుమాన్ దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

పటాన్చెరు : పటాన్చెరు డివిజన్ పరిధిలోని నర్ర బస్తిలో గల హనుమాన్ దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం స్థానికులతో కలిసి హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం కాలనీవాసులతో సమావేశమయ్యారు. పురాతన ఆలయాలను జీర్ణోద్ధరణ చేసేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. హనుమాన్ దేవాలయం ఆధీనంలో గల భూమిలో భవనాన్ని నిర్మించి, ఆదాయం సమకూర్చేలా కృషి చేస్తామని తెలిపారు. శాశ్వత ప్రాతిపదికన ధూప దీప నైవేద్యాలకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా భవనాన్ని నిర్మిస్తామని తెలిపారు. మున్నూరు కాపు సంఘం స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సంగం సీనియర్ నాయకులు నాయికోటి రాజు, కాసాల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



## నవీన్ యాదవ్‌కు మద్దతుగా బోయినపల్లి కాంగ్రెస్ నాయకుల ప్రచారం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 2: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు బోయినపల్లి మండల కాంగ్రెస్ నాయకులు జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యముతో కలిసి ఇంటింటి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ చేపడుతున్న అభివృద్ధి పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన చేతు గుర్తుపై ఓటు వేసి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారితో గెలిపిస్తే జూబ్లీహిల్స్ మరింత అభివృద్ధి చెందుతుందని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి ఉమ్మడి జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి మాజి జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్ ,మానువాడ సింగిల్ విండో చైర్మన్ వెసిరెడ్డి దుర్గారెడ్డి,కాంగ్రెస్ నాయకులు సువిన్ యాదవ్ ,వరాల నర్సింగం, కోరేపు నరేష్ తదితరులు ఉన్నారు.

# శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఎంఎల్‌ఏ గాంధీ ఆక్రమించిన 11 ఎకరాల భూములను స్వాధీనం చేసుకోవాలి

### బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుల డిమాండ్

కూకట్ పల్లిబీ నవంబర్ 2(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలోని గాంధీ స్వాధీనంలో ఉన్న హైడ్రా కూల్చిన భూముల పరిశీలన పేదల ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయమా? హైడ్రా తీరు సిగ్గుచేటుని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూములను ఖబ్జా చేసిన భూడా బాబులను రక్షిస్తున్న హైడ్రా పేదల ఇళ్లపై మాత్రం ప్రతాపం చూపడం సిగ్గు చేటని, తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం గ్రామం సర్వే నంబర్ 307 లో ఏమ్మెల్యే అరికెపూడి గాంధీ కుటుంబ సభ్యుల పేరుతో బారికేడ్లను ఏర్పాటు చేసుకున్న 11 ఎకరాల భూమిని సందర్శించి ప్రభుత్వ ద్వంద ప్రమాణాలను ఎండగట్టారు. 307 సర్వే నంబర్ లో పేదలకు చెందిన 270 ఇళ్లను కూల్చిన హైడ్రా అధికారులు అరికెపూడి గాంధీ 11 ఎకరాల స్థలానికి వేసిన బారికేడ్లను కూల్చిన వెంటనే తిరిగి మళ్లీ నిర్మిస్తే మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఒకనీతి, పెద్దలకు ఒక నీతి అన్నట్లుగా ఉందన్నారు. హైడ్రా పేరుతో ప్రభుత్వ భూముల్లోని పేదలను బయటకు వెళ్లగొట్టి పెద్దలకు కట్టబెడుతున్నారు. బిఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ లో చేరిన అరికెపూడి గాంధీ కుటుంబానికి రూ.1100 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములను పార్టీ



మారినందుకు నజరానాగా కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే గాంధీ కుటుంబానికి చెందిన 11 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని పేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ పేదల వ్యతిరేక నిర్ణయాలను గమనించాలని, ప్రభుత్వ భూములను పెద్దలకు దోచి పెడుతున్న విధానాలను ఎండగట్టి ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో పార్టీ రాష్ట్ర నాయకులు మాజీమంత్రులు, శాసన సభ్యులు జగదీశ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, వివేకానంద గౌడ్, మాధవరం కృష్ణారావు, సునీత లక్ష్మారెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, ఎంఎల్సీలు శంభీపూర్ రాజు, సీనియర్ నాయకులు పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి తో పాటు కూకట్పల్లి నియోజకవర్గం, శేరిలింగంపల్లి నియోజకవర్గం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్‌ల ఆత్మీయ కలయిక

### నీలకంఠం ముదిరాజ్ కూతురి వివాహ రిసెప్షన్‌కు ప్రముఖుల హాజరు

హైదరాబాద్, (వాయిస్ టుడే) నవంబర్ 2 : హైదరాబాద్ అత్తాపూర్‌లో చింతల నీలకంఠం ముదిరాజ్, జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు, తన కుమార్తె వివాహ రిసెప్షన్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ మీడియా, జర్నలిస్టు సంఘాల ప్రముఖులు హాజరయ్యారు. మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్షణ్ పటేల్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు రమేష్ పటేల్ వంగల, పేరుక రమేష్ పటేల్, శ్రీనివాస్ నిమిషాకవి తదితరులు రిసెప్షన్‌కి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. సమాజ బంధాన్ని బలపరచే ఈ ఆత్మీయ సమాగమం స్నేహపూర్వక వాతావరణంలో సాగింది. హాజరైన అతిథులు నీలకంఠం ముదిరాజ్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు.



## జూబ్లీహీల్స్ కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు

### తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి

హైదరాబాద్, నవంబర్ 02: జూబ్లీహీల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ మద్దతు ప్రకటించినట్లు జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి తెలిపారు. ఈ మేరకు ఉద్యమకారుల జేఏసీ చీఫ్ అడ్వయిజర్, ఎమ్మెల్సీ ఎం. కోదండరామ్ కు ఉద్యమకారుల జేఏసీ ప్రతినిధులు ఆదివారం లేఖను అందజేశారు. ఈ సందర్భంగా సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. మతవాద బీజేపీ, దోపిడీదారు బీఆర్ఎస్ లను ఓడించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, రూ.25వేల పెన్షన్ ఇస్తామన్న వాగ్దానాన్ని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. ఉద్యమకారులకు, కళాకారులకు, అమరులైన కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో కోతి మాధవి రెడ్డి, భోగి పద్మ, గుండమల్ల శ్రీనివాస్, అనుముల రవీందర్, మోత్కూరు మల్లేష్, షేక్ ఫక్రుద్దీన్, గండమల్ల శ్రీనివాస్, లింగంపల్లి మురళి, డి. వెంకటలక్ష్మి, గంధమాల యాదగిరి, చిలుక శారధ, కాలంగి లలిత, పి.జయక్రిష్ణ, గంగిరాజు పాల్గొన్నారు.

## ఓబీసీల హక్కుల సాధనకు పోరాడాలని పిలుపునిచ్చిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

### బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ రాజ్యసభ సభ్యులు రవిచంద్ర వ్యాఖ్యలు




కాచిగూడ, హైదరాబాద్: న్యాయమైన హక్కుల సాధనకు, రాజ్యాధికారంలో సముచిత వాటా కోసం ఓబీసీలు మరింత సంఘటితమై ముందుకు సాగాలని, పోరాటానికి సిద్ధం కావాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. కాచిగూడలోని మ్యాడం అంజయ్య హాలులో ఆదివారం జరిగిన భారతీయ స్టేట్ బ్యాంక్ ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రథమ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ "ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వయంగా ఓబీసీ అయినప్పటికీ, ఇప్పటివరకు ప్రత్యేక ఓబీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయకపోవడం విచారకరం. ఇందుకు వ్యతిరేకంగా మనమందరం ఐక్యంగా ఒత్తిడి తేవాలి," అని అన్నారు.

తాను పార్లమెంట్‌లో ఈ డిమాండ్‌ను పలుమార్లు ప్రస్తావించినట్లు పేర్కొన్న ఎంపీ రవిచంద్ర, కాంగ్రెస్ హామీ ఇచ్చిన బి42% రిజర్వేషన్ల సాధన కోసం కూడా ఐకమత్యంతో పోరాడుదాంలి అని పిలుపునిచ్చారు. భారతీయ స్టేట్ బ్యాంక్ దేశంలో అతి పెద్ద బ్యాంక్‌గా 22వేల శాఖలతో, 45 కోట్ల మంది ఖాతాదారులకు సేవలందిస్తోందని, తెలంగాణలో 1,700 శాఖలు ఉండడం గర్వకారణమని తెలిపారు. సామాజిక బాధ్యతలో భాగంగా అంబులెన్స్‌లు అందించడం, పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించడం, విద్యార్థులకు సైకిళ్లు ఇవ్వడం వంటి కార్యక్రమాలు ప్రశంసనీయం అని అభినందించారు. అసోసియేషన్ ప్రతినిధుల అభ్యర్థన మేరకు వారానికి ఐదు పని రోజుల ప్రతిపాదనను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి, అవసరమైతే ప్రధానమంత్రి వద్దకు కూడా తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

అలాగే, జ్యోతిరావు పూలే పేరిట అసోసియేషన్ భవన నిర్మాణానికి భూమి సేకరణ బాధ్యతను బిబీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత తానే తీసుకుంటాననిలి చెప్పారు. బీసీ కులాల ఆత్మగౌరవ భవనాల కోసం కోకాపేట, ఉప్పల్ తదితర ప్రాంతాల్లో భూములను కేటాయించిన కేసీఆర్ నిర్ణయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు. ఉత్తేజిత ప్రసంగం చేసిన ఎంపీ రవిచంద్రను శాలువాతో సత్కరించి, ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# కాపీరైట్ ఉల్లంఘనలకు పాల్పడిన తినుబండారాలపై చర్యలు

హైదరాబాద్, నవంబర్ 02: గోషామహల్, అబిడ్స్ పోలీసుల నేతృత్వంలో సిటీ సివిల్ కోర్టు 11వ అదనపు ప్రధాన న్యాయమూర్తి ఇచ్చిన కోర్టు ఆదేశాన్ని అమలు చేస్తూ నకిలీ సంతోష్ ధాబాలపై చర్యలు తీసుకున్నారని న్యాయవాది అభిషేక్ అగర్వాల్, సంతోష్ దాబా యజమాని మనోజ్ కుమార్ సాంక్లా తెలిపారు. సంతోష్ ధాబా భాగస్వామి మనోజ్ కుమార్ సంఖ్లా తన న్యాయవాది అభిషేక్ అగర్వాల్ ద్వారా తన రిజిస్టర్డ్ ట్రేడ్ పేరును ఉపయోగించి నగరంలో వివిధ సంస్థలు పనిచేస్తున్నాయని ఆరోపిస్తూ ఇటీవల కాలంలో సిటీ సివిల్ కోర్టులో ఫీల్ వేసినట్లు అడ్వకేట్స్ కమిషన్ బి.సాయినాథ్ నివేదించింది. దీంతో కేసును విచారించిన తర్వాత సిటీ సివిల్ కోర్టుకు చెందిన 11వ అదనపు ప్రధాన న్యాయమూర్తి ఆర్. డానీ రూత్ ఒక కమిషన్‌ను ఏర్పాటు చేసి నవంబర్ 3 నాటికి ఈ విషయంపై దర్యాప్తు చేసి నివేదిక సమర్పించాలని




కమిషన్‌ను ఆదేశించినట్లు వారు తెలిపారు

ఈ ఉత్తర్వును అమలు చేస్తూ అడ్వకేట్స్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. దీంతో సంతోష్ ధాబా పేరుతో పనిచేస్తున్న రెస్టారెంట్ల సైన్‌బోర్డులను తొలగించడంతో పాటు సంతోష్ ధాబా పేరుతో ముద్రించిన పత్రాలు మరియు ఇతర ఉల్లంఘన సామగ్రిని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. పశ్చిమ మారేడ్‌పల్లిలో సంతోష్ ధాబా పేరుతో నడుస్తున్న రెస్టారెంట్, బేగంబజార్ సమీపంలో న్యూ సంతోష్ ధాబా, అబిడ్స్ సమీపంలోని సంతోష్ ధాబా అదే ప్రాంతంలోని న్యూ సంతోష్ ధాబా, అత్తాపూర్ లోని సంతోష్ ధాబా, సికింద్రాబాద్ లోని న్యూ సంతోష్ ధాబాలపై చర్యలు తీసుకుంటూ బోర్డులను , తొలగించామని ఈ సందర్భంగా వారు తెలిపారు. భవిష్యత్తులో కూడా నగరంలో ఇంకా మిగిలి ఉన్న నిబంధనలకు విరుద్ధంగా సంతోష్ దాబాల పేర్లతో నడుస్తున్న వాటిపై చర్యలు తీసుకొనున్నట్లు వారు తెలిపారు. కోర్టు ఆదేశాలను ఉల్లగించిన వారిపైన చట్టం కఠిన చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా న్యాయవాది అభిషేక్ అగర్వాల్ తెలిపారు.



# ఘనంగా మున్నూరు కాపు, కాపుల ఆత్మీయ సదస్సు

### కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఏకగ్రీవ మద్దతు

### ముసాపేట్‌లో మజెస్టిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన సదస్సుకు ప్రముఖ నేతల హాజరు






హైదరాబాద్, (వాయిస్ టుడే) నవంబర్ 3 : ముసాపేట్‌లోని మజెస్టిక్ గార్డెన్స్‌లో మున్నూరు కాపు, కాపుల ఆత్మీయ సదస్సు శనివారం ఘనంగా జరిగింది. ఈ సదస్సులో పీసీసీ చీఫ్ లిమహేశ్ గౌడ్ బొమ్మా మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి లిలిపొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ లిలిఆది శ్రీనివాస్, మాజీ ఎంపీ లిలివీహెచ్ హనుమంతరావు, కాంగ్రెస్ నాయకులు శ్యామ్ మోహన్, ఎరవత్రీ అనిల్, డా. వినయ్, అకుల లలిత, కేకే మహేందర్ రెడ్డి, గాలి అనిల్ కుమార్, బొమ్మా శ్రీరామ్, డాక్టర్ వెంకట్, తూమ్ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ, మున్నూరు కాపులు, కాపుల సమాజం తెలంగాణ రాజకీయాల్లో కీలక భూమిక పోషిస్తోందని, ఈ సమాజానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ గౌరవం ఇస్తోందని పేర్కొన్నారు.

పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ బొమ్మాలి మాట్లాడుతూ.. "మున్నూరు కాపులు, కాపుల సమాజం తెలంగాణ అభివృద్ధిలో అవిభాజ్య భాగస్వాములు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు, మున్నూరులకు తగిన ప్రాధాన్యం ఇస్తోంది. సమాజం గౌరవం కోసం నవీన్ యాదవ్‌ను గెలిపించాలి" అని పిలుపునిచ్చారు.

మంత్రి లిపొన్నం ప్రభాకర్‌లి మాట్లాడుతూ.. "ప్రతి వర్గానికి సమాన న్యాయం కాంగ్రెస్ సిద్ధాంతం. మున్నూరు కాపులు ఎప్పటిలాగే ఈసారి కూడా పార్టీకి అండగా నిలవాలి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో నవీన్ యాదవ్ విజయం ఖాయమవ్వాలి" అన్నారు.

ప్రభుత్వ విప్ లిఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. "సమాజం ఐక్యతే శక్తి. మున్నూరు కాపులు ఐక్యంగా ఉండి తమ ఓట్ల శక్తిని చూపితే మార్పు సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు.

మాజీ ఎంపీ వీహెచ్ హనుమంతరావులి మాట్లాడుతూ.. "కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుంచీ బీసీలకు, మున్నూరు కాపులకు ప్రాధాన్యం ఇచ్చింది. సమాజం ఏకమై ఉండడం వల్లే అభివృద్ధి సాధ్యమవుతుంది. నవీన్ యాదవ్ విజయం సమాజ గౌరవానికి ప్రతీక కావాలి" అని అన్నారు.

సభలో చివరగా మున్నూరు కాపులు, కాపుల సమాజ ప్రతినిధులు ఏకగ్రీవంగా లిజూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు ప్రకటించారు. ఆయన గెలుపు సమాజ గౌరవానికి, అభివృద్ధికి దోహదం చేస్తుందని నమ్మకాన్ని వ్యక్తం చేశారు.







# మణుగూరు ఘటనతో కాంగ్రెస్ నీచ సంస్కృతి బయటపడింది

### ఎంపీ వద్దిరాజు రవిచంద్రలి

### హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్సీ తాతా మధుతో కలిసి విలేకరుల సమావేశం




హైదరాబాద్, తెలంగాణ భవన్, నవంబర్ 2 : మణుగూరు ఘటన ద్వారా కాంగ్రెస్ పార్టీ తన నీచ సంస్కృతిని మరోసారి బయటపెట్టిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు లివద్దిరాజు రవిచంద్రలి విమర్శించారు. ఎమ్మెల్సీ లితాతా మధులితో కలిసి హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో విలేకరులతో మాట్లాడిన ఆయన, కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో రాజకీయాలను 20 ఏళ్ళు వెనక్కి తీసుకెళ్లిందని మండిపడ్డారు.

**"కాంగ్రెస్ గూండాలు బీఆర్ఎస్ కార్యాలయాలపై దాడి చేశారు"**

మణుగూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు దాడి చేసి ఫర్నీచర్ తగులబెట్టడం, కార్యకర్తలపై విచక్షణారహిత దాడులు జరపడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని ఎంపీ రవిచంద్ర అన్నారు. "మా పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఒక ప్రశ్న అడిగినందుకే కాంగ్రెస్ గూండాలు ఆఫీసుపై దాడి చేశారు. ఇది ఏ సంస్కృతి?" అని ఆయన ప్రశ్నించారు.

రేగా కాంతారావు మణుగూరులోని ఆఫీసును లిహరికృష్ణ అనే వ్యక్తి వద్ద నుంచి వ్యక్తిగతంగా కొనుగోలు చేసిలి, అందులో సగభాగాన్ని పార్టీ ఆఫీసుగా మార్చుకున్నారని వివరించారు.

"ప్రైవేట్ ప్రాపర్టీ అయిన బీఆర్ఎస్ ఆఫీసుపై దాడి చేయడం చట్ట విరుద్ధం. కాంగ్రెస్ పార్టీకి ఇది జాగీరు కాదు," అని ఆయన వ్యాఖ్యానించారు.

**"పోలీసులు కాంగ్రెస్‌కు ఊడిగం అవుతున్నారు"**

కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ ఆఫీసులపై దాడి చేస్తుంటే పోలీసులు మౌనంగా చూస్తున్నారని, పోలీసు వ్యవస్థ పూర్తిగా కాంగ్రెస్ ఆధీనంలోకి వెళ్లిపోయిందని ఎంపీ రవిచంద్ర విమర్శించారు.

"మణుగూరులో ఫర్నీచర్ తగులబెట్టినా పోలీసులు కదలడం లేదు. డీజీపీ శివధర్ రెడ్డి వెంటనే చర్యలు తీసుకోవాలి," అని ఆయన డిమాండ్ చేశారు. సిరిసిల్లలో కేటీఆర్ క్యాంపు ఆఫీసు, సిద్దిపేటలో హరీష్ రావు కార్యాలయం, భువనగిరిలో బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంపై దాడులు జరగడం, గాంధీ భవన్ సంస్కృతిని రాష్ట్రం మొత్తం వ్యాపింపజేస్తున్నారని విమర్శించారు.

**"సీపీఎం నేత రామారావు హత్యకు కాంగ్రెస్ బాధ్యత వహించాలి"**

సీపీఎం రాష్ట్ర నాయకుడు సామినేని రామారావు హత్యలో కాంగ్రెస్ నేతలే ప్రమేయమున్నారని ఆరోపిస్తూ, జూబ్లీహిల్స్‌లో మద్దతు విషయంలో సీపీఎం పునరాలోచన చేయాలని రవిచంద్ర సూచించారు.

**"బీఆర్ఎస్ భయపడే పార్టీ కాదు"**

"బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ. మీ గూండాగిరికి భయపడదు. మా కార్యకర్తలు పార్టీని ఎలా రక్షించుకోవాలో బాగా తెలుసు," అని ఎమ్మెల్సీ తాతా మధు తెలిపారు. "అధికారంలోకి వచ్చిన తరువాత దాడులకు పాల్పడిన వారిపై వడ్డీతో సహా చెల్లిస్తాం. ఉపేక్షించం," అని హెచ్చరించారు.

**"జూబ్లీహిల్స్‌లో భారీ విజయం బీఆర్ఎస్‌దే"**

జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అన్ని పార్టీలు ఏకమైనా, బీఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలిచి కేసీఆర్‌కు బహుమతిగా ఆ విజయాన్ని అందిస్తామని ఎంపీ రవిచంద్ర తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతలు లిదిండిగాల రాజేందర్, బెల్లం వేణు, ఎం. రాజాగౌడ్, మల్లెల రవిచంద్రలి తదితరులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపుల జోలికి వస్తే తొలుతీస్తాం

### "మా నిధులు, మా పటేల్ గేజిట్ మాకు ఇవ్వాల్సిందే"

### పటేల్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్

కరీంనగర్, నవంబర్ 3: తెలంగాణ రాష్ట్రంలో మున్నూరుకాపు కులం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తోందని పటేల్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లినీరటి రామ్ ప్రసాద్ పటేల్‌లి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం కరీంనగర్ వాగేశ్వరి డిగ్రీ కాలేజీ హాల్‌లో జరిగిన లిఉమ్మడి కరీంనగర్ జిల్లా మున్నూరుకాపు యువ నాయకుల సమాఖ్య సమావేశంలిలో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "రాష్ట్ర జనాభాలో 20 శాతం పైగా ఉన్న మున్నూరుకాపులకు ఇప్పటివరకు ఒక్క రూపాయి ప్రత్యేక బడ్జెట్ కేటాయింపు లేదు. 12 సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం మున్నూరుకాపులను నిర్లక్ష్యం చేస్తోంది. మంత్రివర్గంలోనైనా, కార్పొరేషన్లలోనైనా మా వర్గానికి సముచిత ప్రతినిధ్యం ఇవ్వకపోవడం పెద్ద అన్యాయం."

నీరటి రామ్ ప్రసాద్ పటేల్ అన్నారు, "మా సమాజం ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడింది. కానీ మేము భయపడమని, ఇక మౌనం వహించమని ప్రభుత్వం గమనించాలి. మున్నూరుకాపుల జోలికి వస్తే ఎవరినైనా 'తొలుతీస్తాం' మా సమాజ గౌరవం కోసం పోరాడటానికి సిద్ధంగా ఉన్నాం" అని హెచ్చరించారు. అలాగే, ఇటీవల కొంతమంది వ్యక్తులు మున్నూరుకాపులను బీసీ వర్గాల నుండి వేరుచేయాలనే కుట్రలు పన్నుతున్నారని ఆయన విమర్శించారు. "బీసీలలో అన్నదమ్ములుగా, పెద్దన్న పాత్ర పోషిస్తూ ఉన్న కులం మున్నూరుకాపులదే. బీసీ సమాజాన్ని విడదీయాలనుకునే వారిని సమాజం తేలిగ్గా విడిచిపెట్టదు," అని ఘాటుగా వ్యాఖ్యానించారు.

రామ్ ప్రసాద్ పటేల్ మాట్లాడుతూ, "మా పటేల్ గేజిట్ పత్రాన్ని వెంటనే చట్టబద్ధత కల్పించాలి. ప్రభుత్వం తక్షణమే మంత్రి పదవులు, కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు, ఉద్యోగాలు, స్వయం ఉపాధి పథకాల్లో అవకాశాలు కల్పించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తాం," అని హెచ్చరించారు. ఈ సందర్భంగా మున్నూరుకాపుల ఐక్యతకు పిలుపునిస్తూ, "ఇక ఒక్క గళంతో మున్నూరుకాపులు మాట్లాడే సమయం వచ్చింది. పటేల్ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో త్వరలో రాష్ట్ర స్థాయి మహాసభను నిర్వహిస్తాం," అని ప్రకటించారు. సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు లిగాండ్ల వేణు పటేల్, హర్షవర్ధన్ పటేల్, తిరుపతి పటేల్, నగేష్ పటేల్, శశికాంత్ పటేల్, సంజయ్ పటేల్ పాల్గొన్నారు.

# మొంథా తుపాన్ వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### నవంబర్ 3న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి



సూర్యాపేట:మొంథా తుపాన్ ప్రభావంతో భారీ వర్షాలు,వరదలు ,ఈదురు గాలులు వల్ల జిల్లా వ్యాప్తంగా వేలాదిఎకరాల్లో వ్యవసాయ పంటలు, ఉద్యాన పంటలు నష్టపోయాయని దెబ్బతిన్న పంటలను సర్వే జరిపి రైతాంగానికి నష్టపరిహారం వెంటనే అందించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 3న సూర్యాపేట కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. తూఫాన్ వలన వరి కోత సమయం లో క్రింద పడి మొకాలు లోతు వర్షం నీరు నిల్వ ఉండి మొలకలు వచ్చాయి అని అన్నారు. కొన్ని పంటలు ఎందుకు పనికి రాకుండా పోయినాయి అన్నారు.నష్ట పరిహారాల నమోదులో స్వంత భూములు కలిగిన సాగు దారుల తోపాటు వాస్తవ సాగు దారులైన కౌలు రైతులను గుర్తించి పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో వరి, మిర్చి, పత్తి,కూరగాయల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలు పెట్టుబడి పెట్టి ముందస్తుగా కౌలు చెల్లించి పంటలు పండించారని, చేతికొచ్చే సమయానికి తుఫాను ప్రభావం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే యుద్ధ ప్రాతిపదికన దెబ్బతిన్న అన్ని పంటలను సర్వే చేసి ఎకరానికి ఆహార పంటలకు రూ. 50,000 వాణిజ్య పంటలకు రూ. 75000, ఉద్యాన పంటలకు రూ.లక్ష చొప్పున పరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మండలాలలో పంట ముప్పై మూడు శాతం దెబ్బతింటే మాత్రమే పంటల పరిహారం అందించే నిబంధనలు సడలించి గ్రామం, సర్వే నెంబర్ ఆధారంగా దెబ్బతిన్న పంట నమోదు చేసి పరిహారం అందించాలి అని కోరారు, సిసిఐ కొనుగోలు నిబంధనలు సడలించి రంగు మారిన పత్తిని, గుడ్డుపత్తిని, మరియు వరి ధాన్యాన్ని మద్దతు ధరల ప్రకారం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రైతులు ఐకెపి సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కల్లు శ్రీనివాస్ రెడ్డి

మాడుగుల పల్లి నవంబర్ 2 (వాయిస్ టుడే): రైతులు ఐకెపి సెంటర్లను ఉపయోగించుకొని అధిక మద్దతు ధర పొందాలని ఇందుగుల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఐకెపి ఇన్చార్జి కల్లు శ్రీనివాస్ రెడ్డి రైతులను కోరారు. ఆదివారం మండలంలోని ఇందుగుల గ్రామంలో తిప్పర్తి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడే ఐకేపీ సెంటర్ ను ప్రారంభించి ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లాప్రధాన కార్యదర్శి మునుగోటి యాదగిరి. బాల్నే ఇంద్రారెడ్డి, తానేదారుపల్లి నాగరాజు కొడతాల సైదులు పందిరి సతీష్ రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



వాయిస్ టుడే

హైదరాబాద్
సోమవారం, 3 నవంబరు 2025



## భీమన్న గుట్టపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి

(వాయిస్ టుడే)నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 2 : నిర్మల్ జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ మాట్లాడుతూ ముదిరాజ్ సమాజానికి ప్రభుత్వం అండగా నిలవాలని, భీమన్న గుట్ట స్థల వివాదంపై వెంటనే స్పందించాలని కోరారు. ముదిరాజులు వందల ఏళ్లుగా వారసత్వంగా భీమన్న దేవుడిని ఆరాధిస్తూ సర్వే నంబర్ 530లోని 60 ఎకరాల్లో పండ్ల పెంపకాన్ని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. 2003లో మండల రెవెన్యూ అధికారి నిర్వహించిన సర్వేలో ఈ భూమి ముదిరాజ్ సమాజానికి చెందినదని నిర్ధారించారని గుర్తు చేశారు. అయితే ఇటీవల ఆ ప్రాంతంలో వివిధ సంఘాలకు కమ్యూనిటీ హాల్‌లు, ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణాల కోసం సన్నాహాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భీమన్న గుట్ట ముదిరాజుల వారసత్వ సంపదగా కాపాడబడాలని, ఆ ప్రాంతంలో భీమన్న దేవాలయం, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి అవసరమైతే విజిలెన్స్ విచారణ జరపాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ సంఘం యువజన నాయకులు పాతర్ల హరీష్ ముదిరాజ్, అడప చందు, రోహిత్ పాల్గొన్నారు.



## పంట నష్టం రైతుల ఆందోళన అక్కర్లేదు!

-నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా

-కటింగ్‌లు లేకుండా ధాన్యం కొనుగోలు భరోసా

-ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా నవంబర్-02 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి సింగిల్ విండో పరిధిలోని ఐతరాజుపల్లి గర్రెపల్లి గ్రామాలలో ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో అధికారులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుఫాను ప్రభావం వల్ల కురిసిన వర్షాలకు పంటలు కోల్పోయి నష్టపోయిన రైతులను ఆదుకుంటామన్నారు. రైతులు ఎవ్వరూ అధైర్యపడవద్దని కోరారు. నష్టాలను అంచనా వేయాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటినుండి ఐదవ సారి కొనుగోలు జరుపుతున్నామని, ఎప్పటిలాగే ఏ సెంటర్ లలో కూడా రైతులకు సమస్య రానీయమని చెప్పారు. ఎలాంటి కటింగులు లేకుండా కొనుగోళ్లు పూర్తి చేస్తామన్నారు. రైతులు వడ్లను ఆరబెట్టి పదిహేడు శాతం లోపు తేమ ఉండాలని కోరారు. వడ్లను అమ్మిన నలభై ఎనిమిది గంటల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని చెప్పారు. కేవలం కొనుగోలు కేంద్రాలలో వడ్లను అమ్మి ట్రక్ షీట్లు పొంది రైతులు ఇండ్లలో ఉండచ్చుని, రైస్ మిల్లులకు తిరగాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు ఉన్న తమకు రైతులు నేరుగా సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయం చెర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసి చెర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగల్ విండో చెర్మన్ సందీప్ రావు, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్, జూపల్లి తిరుమల్ రావు, కల్లేపల్లి జానీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు..



## జిల్లా ఆరోగ్య కార్యక్రమాలపై సిఆర్‌ఎం బృందంతో కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్షా సమావేశం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 2: జిల్లాలో అమలు జరుగుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించుటకు సిఆర్‌ఎం (కామన్ రివ్యూ మిషన్) బృందం ఈ రోజు జిల్లాను సందర్శించింది. ఈ సందర్శనలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షతన సిఆర్‌ఎం బృంద సభ్యులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్న సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలో అమలు జరుగుతున్న ప్రధాన ఆరోగ్య కార్యక్రమాలు, జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం) పరిధిలో చేపడుతున్న కార్యక్రమాలు, మాతా-శిశు ఆరోగ్యం, వ్యాధి నియంత్రణ చర్యలు, వైద్య సేవల విస్తరణ, సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యత తదితర అంశాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. సిఆర్‌ఎం బృందం నవంబర్ 3వ తేదీ నుండి 7వ తేదీ వరకు జిల్లాలోని వివిధ ప్రభుత్వ వైద్య సంస్థలను సందర్శించి, ఆరోగ్య సేవల అమలు స్థాయిని, సిబ్బంది పనితీరును, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను ప్రత్యక్షంగా పరిశీలించనుంది. ఈ సందర్భంగా బృందం వైద్య సదుపాయాల అందుబాటు, మౌలిక వసతుల వినియోగం, రోగులకు అందిస్తున్న సేవల నాణ్యతను కూడా విశ్లేషించనుంది. ఈ బృందంలో డా. గురిందర్ బీర్ సింగ్ – అడ్వైజర్, సి పి ఎస్ పి ఎస్ సి ఎన్హెచ్ఎస్ఆర్సి, డా. బి. వెంకట శివారెడ్డి – అసిస్టెంట్ ప్రొఫెసర్, ఏఐఐఎంఎస్ మంగళగిరి, డా. అజయ్ పాండే – అసిస్టెంట్ ప్రొఫెసర్, పి ఆర్ సి లక్నో, డా. అంకిత కంకర్య – అసిస్టెంట్ ప్రొఫెసర్, పి జి ఐ ఎం ఈ ఆర్ చండీగఢ్, డా. అనర్ సింగ్ డాకర్ – సీనియర్ కన్సల్టెంట్, ఎన్ హెచ్ ఎం పాలసీ, యమహెూ హెచ్ ఎఫ్ డబ్ల్యూ డా. కల్పనా భవానియ – సీనియర్ కన్సల్టెంట్, పి ఎస్ ఏ ఎన్ హెచ్ ఎస్ ఆర్ సి సభ్యులుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. జయలక్ష్మి, వివిధ ఆరోగ్య ప్రోగ్రాం ఆఫీసర్లు, జిల్లా ఆరోగ్య అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలో మున్నూరుకాపుల కార్తీక వన సమారాధన





### వంగవీటి మోహన్‌రంగ విగ్రహ ఆవిష్కరణ

### వేలాది మంది మున్నూరుకాపుల హాజరు

సత్తుపల్లి, నవంబర్ 3: ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలోని మున్నూరుకాపు సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వనసమారాధనలి మహెూత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో భాగంగా లిస్వర్గీయ వంగవీటి మోహన్‌రంగ విగ్రహ ఆవిష్కరణ కూడా అద్భుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తోట గణేష్-తోట సుజలారాణిలి దంపతులు మరియు వారి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రధాన అతిథిగా మాజీ శాసన సభ్యులు వంగవీటి రాధాకృష్ణ మరియు తెలంగాణ మున్నూరుకాపు సంఘం పటేల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్‌లి హాజరై వంగవీటి మోహన్‌రంగ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

ప్రత్యేక అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి,మాజీ ఎమ్మెల్యే శ్రీ సండ్ర వెంకట వీరయ్య, లిలిమున్నూరుకాపు పటేల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లిపల్లి వెంటేశ్వర్లు (జేవీఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మున్నూరుకాపు సమాజం ఐక్యత, యువతలో చైతన్యం, మరియు సమాజ అభ్యున్నతికి అందరూ కలిసి కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు.

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు,పసుపులేటి దేవేందర్, లికనిశెట్టి నర్సయ్య,పారా నాగేశ్వరరావు,పగడాల మంజుల (రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు),కొత్తగూడెం భద్రాద్రి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు,హారిక నాయుడు,జోగం తారకు,పటేల్ భూపతి శ్రీనివాసు,గోవింద్ శ్రీనివాసరావు, లిలియాసా యుగందర్,సి. హెచ్. విప్లవ్ కుమార్,మురళీ మోహన్,బి. శ్రావ్య, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు. వంగవీటి మోహన్‌రంగ గారి విగ్రహావిష్కరణ సందర్భంగా పూల మాలలు సమర్పించి, ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ వక్తలు మున్నూరుకాపు సమాజం ధైర్యం, నిబద్ధతకు ఆయన ఆదర్శమని పేర్కొన్నారు. సమావేశం అనంతరం మున్నూరుకాపు సమాజం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని వనభోజనాలు నిర్వహించారు. యువత, మహిళలు, కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని వేదికను సందడి చేశారు. సత్తుపల్లి పట్టణం అంతటా ఉత్సవ వాతావరణం నెలకొంది. సమాజ ఐక్యతకు ప్రతీకగా ఈ వనసమారాధన నిలిచింది అని స్థానిక నేతలు తెలిపారు.






## మున్సిపల్ అభివృద్ధికి రూ.15 కోట్లు మంజూరు

### కాంగ్రెస్ శ్రేణుల హర్షం



సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా నవంబర్-02 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ ను అభివృద్ధి పరచడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలకు పదిహేను కోట్ల రూపాయల నిధుల మంజూరుకు కృషి చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు కృతజ్ఞతలు తెలుపుతూ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు బాణాసంచా పేల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. పట్టణ ప్రజలతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం పలువురు పార్టీ శ్రేణులు మాట్లాడుతూ,ఎమ్మెల్యే కృషితో సుల్తానాబాద్ అభివృద్ధి దిశగా మరింత ముందుకు సాగుతోందని, రానున్న రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగంగా చేపడతామని తెలిపారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల బి.ఆర్.ఎస్ పాలన కాలంలో పట్టణం పై సవితి తల్లి ప్రేమను చూపించారని అప్పటి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఇక్కడి నుండి కార్యాలయాలను సైతం పెద్దపెల్లి కి తరలించుకు పోయి ఈ ప్రాంతాన్ని ఎడారిగా మార్చారన్నారు. ప్రజల అవసరాల నిమిత్తం తిరిగి పెద్దపల్లి ఎమ్మెల్యేగా గెలిచిన విజయ రామారావు అనతి కాలంలోనే కార్యాలయాలను సుల్తానాబాద్ కు తరలించారని రానున్న రోజుల్లో పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు పదిహేను కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చారని జూబ్లీహిల్స్ ఎన్నికల అనంతరం తిరిగి మరిన్ని నిధులను తీసుకువచ్చి పట్టణాన్ని అద్భుత నగరంగా మార్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా అభివృద్ధి ప్రధాత గా ముందుకు సాగుతున్నారని ప్రజల ఆశీర్వాదంతో గెలిచి వారి రుణం తీర్చుకునేందుకు అనుక్షణం అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, పార్టీ శ్రేణులు గాజుల రాజమల్లు బిరుదు కృష్ణ దున్నపోతుల రాజయ్య, మహమ్మద్ రఫీక్, అమిరిశెట్టి రాజలింగం, అమిరిశెట్టి తిరుపతి, టి కె ప్రభాకర్, ఈర్ల శేఖర్, వేగోళం శంకర్ గౌడ్, మోబిన్, అమీనోద్దీన్, న్యాతరి కుమార్, మే%శీ%గాని శ్రీనివాస్, మామిడి శెట్టి అంజయ్య, జూపాక కుమారస్వామి, వలస చంద్రు, శెట్టి శ్రీనివాస్ లతోపాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు..

## గ్రామ శాఖా అధ్యక్షుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 2 : బోయినిపల్లి మండలం బూరుగుపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖా అధ్యక్షులు పెరుక మహేష్ తండ్రి పెరుక లచ్చయ్య ఈరోజు అనారోగ్యంతో చనిపోగా, చొప్పదండి మాజీ ఏం ఎల్ ఏ సుంక రవిశంకర్ మృతునికి పూలమాల వేసి నివాళు లర్పించిన, అనంతరం మృతికి గల కారణం తెలుసుకొని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అయన వెంట మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ ఆజ్జూ, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, మాజీ ఎంపీటీసీ మమత-సుజన్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ బత్తిని కమల్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కన్నం సాగర్,నాయకులు ముద్దం రవి, బోయిని రాజు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా.. టిప్పర్ సీజ్, డ్రైవర్, ఓనర్ రిమాండ్!



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 2: ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. బోయినపల్లి మండలంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక టిప్పర్‌ను పోలీసులు పట్టుకున్నారు. టిప్పర్ డ్రైవర్‌తో పాటు, వాహన యజమానిని కూడా అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఆదివారం ఉదయం బోయినపల్లి మండలం విలాసాగర్ కుర్మ సంఘం భవనం వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా %టూ-02-ఖూ%-5496 నంబర్ గల టిప్పర్ లో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తుండగా గుర్తించి, వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. ?పోలీసులు టిప్పర్ డ్రైవర్, కరీంనగర్ జిల్లాకు చెందిన దూరశేటి శ్రీనివాస్ (28) తండ్రి వెంకటనర్సయ్య) ను అరెస్ట్ చేశారు. అలాగే, ఇసుక అక్రమ రవాణా చేయమని ఆదేశించిన టిప్పర్ యజమాని అయిన అవుదారి రవీందర్ (47) తండ్రి మల్లేశం పై కూడా కేసు నమోదు చేశారు. చట్ట ప్రకారం ఈ ఇద్దరిని రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ?ఈ సందర్భంగా బోయినపల్లి ఎస్.ఐ. రమాకాంత్ మాట్లాడుతూ... మండలంలో ఇసుక అక్రమ రవాణాపై కఠిన నిఘా ఉంచామని తెలిపారు. ఎవరైనా ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడినట్లయితే, వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## భక్తి శ్రద్ధలతో ఘనంగా శ్రీ కట్ట మైసమ్మ దేవాలయ వార్షికోత్సవం, మహా అన్న ప్రసాదం

వాయిస్ టుడే న్యూస్, రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 2 : సిరిసిల్ల పట్టణ పాత బస్టాండ్ పరిసరాల్లో వెలసి ఉన్న శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వార్షికోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ప్రత్యేక అభిషేక కార్యక్రమం నిర్వహించగా, భక్తులు అమ్మవారి దర్శనం తీసుకుని, అలంకరణలు, పూల హారాలు, నైవేద్యాలు, వివిధ కానుకలను సమర్పించారు. ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్



మాట్లాడుతూ..శ్రీ మైసమ్మ తల్లి కృపతో సిరిసిల్ల పట్టణం ఎల్లప్పుడూ శాంతి, సమృద్ధి, సౌభాగ్యాలతో ముందుకు సాగాలని మనసారా కోరు కుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రవెల్లి దేవేందర్ రావు దంపతులు వడ్లకొండ దేవదాస్ వద్నాల శేఖర్ బాబు వడ్లకొండ వెంకట సాయి వెలిశాల అభినవ్ బుర్ర శ్రీధర్, భక్తులు , తదితరులు పాల్గొన్నారు .

